# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

ఆదివారం 2-11-2025 | పేజీలు : 10




# కోర్టు భవనానికి వర్చువల్‌గా శంకుస్థాపన..

- ప్రతి పౌరుడికి న్యాయం అందిచడమే లక్ష్యం
- తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):
రాజ్యాంగంలోని 21వ అధికరణం ప్రకారం ప్రతి పౌరుడికి న్యాయం అందించడమే లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ అన్నారు.ములుగు జిల్లా కేంద్రంలో నిర్మించ తలపెట్టిన 10 ౦ 2 కోర్ట్ భవనానికి శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వర్చువల్ గా ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి చీఫ్ జస్టిస్ ప్రసంగించారు.పౌరుడి ప్రాథమిక హక్కుల పరిరక్షణే ధ్యేయం కావాలని వారు అన్నారు.వ్యవస్థలోని అన్ని వర్గాల సహకారం,వనరుల లభ్యత న్యాయ వ్యవస్థకు ఉందని తెలిపారు.గట్టమ్మ దేవాలయం దగ్గర కోర్టు భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ హై కోర్ట్ జస్టిస్ ఈవి.వేణుగోపాల్ జస్టిస్ ఎన్.రాజేశ్వర్ రావు హాజరయ్యారు.

మిగతా 2లో...





## నగరంలో వరద ముంపు శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టండి

- నగర మేయర్ గుండు సుధారాణి
- బల్దియా ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ ఇరిగేషన్ విభాగాలతో సమన్వయ సమావేశం
- సమగ్ర సమాచారంతో స్ట్రామ్ వాటర్ డ్రైన్ లకు డిపిఆర్ సిద్ధం చేయాలన్న మేయర్

వరంగల్ సిటీ, నవంబర్ 01(ప్రజాజ్యోతి):
నగరంలో వరద ముంపు శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఇంజనీరింగ్, ఇరిగేషన్ టౌన్ ప్లానింగ్ విభాగాలతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు మేయర్ తగు సూచనలు చేశారు.

మిగతా 7లో...




## రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలి...

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 01, (ప్రజా జ్యోతి):
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు-ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

మిగతా 2లో...

## మండలంలో మెడికల్ షాపులలో ఆకస్మికంగా తనిఖీలు

### డ్రగ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్

**ఎల్కతుర్తి 01 నవంబర్ (ప్రజాజ్యోతి)** :ఎల్కతుర్తి మండల కేంద్రంలో గోపాల్ పూర్ ఎల్కతుర్తి లో మెడికల్ షాపులను శనివారం రోజున డ్రగ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ వ్యక్తి ఫిర్యాదు మేరకు గోపాల్పూర్ లో గ్రామీణ వైద్యుడు మార్కండేయ, ఇంటిని తనిఖీ చేసామని వారిపై ఇదివరకే క్రిమినల్ కేసులు నమోదు చేశామని, హసన్ పర్తి మండలం మడిపల్లికి చెందిన సురేష్ నిర్వహిస్తున్న మెడికల్ షాపును సూరారం గ్రామానికి చెందిన ఉదయ్ చందర్ ఎల్కతుర్తిలోనిర్వహిస్తున్న మెడికల్ షాపును తనిఖీ చేసామని వారికి షోకజ్ నోటీసులు జారీ చేశామని వాటి ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.




## వీరనారాయణపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల రెండో దశ ప్రారంభం

**ఎల్కతుర్తి01నవంబర్(ప్రజాజ్యోతి)**:ఎల్కతుర్తిమండలం వీరనారయణపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల రెండో దశ ప్రారంభమైంది. ఈ సందర్భంగా మొలుగు నిర్మల, నర్సయ్య దంపతుల ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొలుగు నిర్మల మాట్లాడుతూ,ఇరవై సంవత్సరాల తరువాత నా సొంత ఇంటి కల నెరవేరింది. గత టీఆర్ఎస్ ప్రభుత్వం పేదల పట్ల అన్యాయం చేసింది. భూమి, ఇల్లు లేని నాకు ఇల్లు ఇవ్వకుండా వారి పార్టీనాయకులకే కేటాయించారు. కానీ ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం దయవల్ల, మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యవేక్షణలో నాకు ఇల్లు కేటాయించబడింది అని తెలిపారు.ఆమె మరింతగా మాట్లాడుతూ,కాంగ్రెస్ పాలనలో నాకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు, ఉచిత కరెంట్, 500 రూపాయలకే వంట గ్యాస్, ఉచిత బస్ ప్రయాణం వంటి పథకాలు అందుతున్నాయి. ఇందుకు గ్రామ కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు, గ్రామ కాంగ్రెస్ కమిటీకి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పుల్లూరి శ్రీధర్ రావు, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రటరీ మంద సుమన్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పుల్లూరి నర్సింగరావు, మంద ఆనందం, చదిరం రాజు, చదిరం జ్యోతి, గ్రామ కార్యదర్శి శ్రీనాథ్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాలకు నివారణ చర్యలు

### ప్రమాద చూచిక బోర్డు ఏర్పాటుకి ఆదేశాలు

**భీమదేవరపల్లి: నవంబర్ 1 ,(ప్రజా జ్యోతి )**: మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, గురువారం రోజున జరిగిన రోడ్డు ప్రమాద ప్రదేశాన్ని ఉన్నత అధికారులు సందర్శించారు. తరచూ కొత్తపల్లి గ్రామ శివారులో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలుసుకున్న ముల్కనూర్ ఎస్సై రాజు ఉన్నతాధికారులకు సమాచారం చేరవేయడంతో స్పందించిన అధికారులు వరంగల్ కమిషనరేట్ రోడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రవాణాశాఖ డిటిఓ రమేష్ రాథోడ్, ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్, నేషనల్ హైవే అథారిటీ అధికారి ఏఈ ప్రశాంత్ సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాదాలు జరగడానికి గల కారణాలు తెలుసుకున్నారు . అధికారులు జాతీయ రహదారి గుత్తేదారునికి ప్రమాదాలు జరుగు ప్రదేశం లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని గుత్తేదారునికి ఆదేశించారు. రహదారి పనుల్లో నిర్లక్ష్యం వహించవద్దని గుత్తేదారునికి సూచనలు ఇస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగింది.



# కోర్టు భవనానికి వర్చువల్ గా శంకుస్థాపన

**- ప్రతి పౌరుడికి న్యాయం అందించడమే లక్ష్యం**

**- తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్**





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** రాజ్యాంగంలోని 21వ అధికరణం ప్రకారం ప్రతి పౌరుడికి న్యాయం అందించడమే లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ అన్నారు.ములుగు జిల్లా కేంద్రంలో నిర్మించ తలపెట్టిన 10 ం 2 కోర్ట్ భవనానికి శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వర్చువల్ గా ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి చీఫ్ జస్టిస్ ప్రసంగించారు.పౌరుడి ప్రాథమిక హక్కుల పరిరక్షణే ధ్యేయం కావాలని వారు అన్నారు.వ్యవస్థలోని అన్ని వర్గాల సహకారం,వనరుల లభ్యత న్యాయ వ్యవస్తకు ఉందని తెలిపారు.గట్టమ్మ దేవాలయం దగ్గర కోర్టు భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ హై కోర్ట్ జస్టిస్ ఈవి.వేణుగోపాల్ జస్టిస్ ఎన్.రాజేశ్వర్ రావు హాజరయ్యారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.వి.పి. సూర్య చంద్రకళ,అడ్వకేట్స్ బార్ అసోసియేషన్,హై కోర్ట్ న్యాయమూర్తులకు స్వాగతం పలికారు.సర్వమత ప్రార్థనలు నిర్వహించిన అనంతరం పునాది రాయివేసి, శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జస్టిస్ ఈ. వి.వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లాకు న్యాయస్థాన భవన సముదాయం మంజూరు కావడం ఆనందిచదగిన విషయమన్నారు.కొత్త కోర్టు ఏర్పాటు అనేది సిబ్బందికి, న్యాయవాదులకు,కక్షి దారులకు ఎంతో ఉపయోగకరం అన్నారు. చారిత్రక నేపథ్యం ఉన్న ములుగు జిల్లాలో కోర్టు ఏర్పాటుతో నేరాలు తగ్గు ముఖం పట్టే అవకాశం ఉంటుందని జస్టిస్ తెలిపారు. జస్టిస్ ఎన్.రాజేశ్వర్ రావు మాట్లాడుతూ కోర్టు భవనాలు న్యాయ దేవాలయాలు అన్నారు.కేసుల్లోని ఇరు వర్గాలకు న్యాయం జరిగే విధంగా న్యాయవ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర,ఎస్పీ శబరీష్, సీనియర్ సివిల్ జడ్జి,న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి.కన్నయ్య లాల్,అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వేణుగోపాలచారి,గవర్న మెంట్ ప్లీడర్ డి.రాంసింగ్, ప్రధాన కార్యదర్శి రంగోజు బిక్షపతి,అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్‌జీ,ఆర్డీఓవెంకటేష్,జిల్లాఅధికారులు,న్యాయవాదులు,ఎ ాలీస్ అధికారులు,కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 01, (ప్రజా జ్యోతి):** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు- ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని, కేటగిరీ %ూ% లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ %దీ% లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ %జ% లో 1987 నుంచి 2002 మద్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ %఑% లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. మొదట కేటగిరి %ూ% జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవడం జరుగుతుందని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షల ఓటర్లను నిర్ధారించడం జరిగిందని, మిగిలిన 12 లక్షల ఓటర్ల నిర్ధారణ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కేటగిరి , క్యాటగిరి %఑% లలోని ఓటర్లను కేటగిరి కు మ్యాపింగ్ చేసే ప్రక్రియను మెరుగుపరచాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు .



# హైదరాబాద్ మాదిగ ఆత్మగౌరవ సభకు తరలిన జఫర్ గడ్

## మండల ఎమ్మార్పీఎస్ శ్రేణులు


**ప్రజా జ్యోతి జఫర్ గడ్నవంబర్ 1:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయి మీద జరిగిన దాడిని ఖండిస్తూ జఫర్గడ్ మండలం నుండి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘ నాయకులతో చలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరినారు. ఎం ఎస్ పి జిల్లా జనగామ ఉపాధ్యక్షులు రడపాక ఆదాము చలో హైదరాబాద్ దళితుల ఆత్మ గౌరవ సభ ను విజయవంతం చేయడం కోసం జఫర్గడ్ మండలం నుండి తరలిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘ నాయకులు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గావాయి పై జరిగిన దాడి నేటికి 22 రోజులు అవుతున్న ఇంతవరకు అరెస్టు చేయకపోవడం దళితులు ముఖ్యంగా దళితులు ఉన్నత స్థానంలో కూర్చోవడం కొంతమంది అగ్రకులాలకు ఓర్వలేక ఈ దారికి పాడిపడ్డారు ఇది చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడి కాదు యావత్ న్యాయ వ్యవస్థ దళిత సమాజంపై జరిగిన దాడిగా భావించాలి ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ఉండాలని తక్షణమే రాకేష్ చంద్ర కిషోర్ సుమోటగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ తక్షణమే అరెస్ట్ చేసి న్యాయబద్ధంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఈ దాడి భారత రాజ్యాంగం మీద దాడి భావించి దళితుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయడం కోసం తరలిన నాయకులు ఈ



కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గాదెపాక మహేందర్ మాదిగ ఎం ఎస్ పి మండల అధ్యక్షులు ఇల్లందుల రాంబాబు మాదిగ ఎంఎస్పి జిల్లా నాయకులు గంగాధర్ రవీందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ కూనూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇల్లందుల పేపర్ రాజు మాదిగ ఎమ్మెస్పీ గ్రామ శాఖ అధ్యక్షులు యాటాల ఏలియా మాదిగ గాదెపాక మధు మాదిగ గాదెపాక నవీన్ మాదిగ ఇల్లందల బాబు దాట్ల యాదగిరి ఇల్లందుల పోచయ్య బరిగల రవికుమార్ దాట్ల వేణు, దాట్ల ఏలియా కొమురయ్య మునగాల యాదగిరి, మునగాల ఎల్లయ్య, ఇల్లందుల బాబు , ఇల్లందల సంపద, ఇల్లందుల అనిల్ కుమార్, గోపయ్య ఇల్లందుల శ్రీను

# 100 మంది భూపాలపల్లి కాంగ్రెస్ నాయకులతో జూబ్లీహిల్స్ లో ప్రచారం చేస్తున్న

## -భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు




**గణపురం ప్రజాజ్యోతి నవంబర్01:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం చేసి ఆ పార్టీ గెలుపుకు తమ కృషిని అంకితం చేశారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి కూడా గండ్ర సేవలను ప్రశంసిస్తూ, కాంగ్రెస్ నేతలు అంతా నవీన్ గెలుపు కోసం రంగంలో ఉన్నారన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రచారంలో ప్రజల ఆధార అభిమానాలు ఈ ఉప ఎన్నికలో 94వ డివిజన్ షేక్పేటలోని హజీజ్ బాగ్, అరవింద్ నగర్ కాలనీల్లో గండ్ర సత్యనారాయణ రావు చేసిన ఇంటింటి ప్రచారం హద్దులు దాటింది. ప్రజల్లో వ్యక్తిగతంగా కలవడం, వారి సమస్యలు తెలుసుకోవడం ద్వారా ఎన్నిక జోష్కు మరో ఊపు తీసుకొచ్చారు ప్రత్యేకంగా యాదవ సామాజిక వర్గం మద్దతుతో పాటు, కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి పార్టీ నాయక్చేతన్యాన్ని ప్రజలకు వివరించారు భూపాలపల్లి ఎమ్మెల్యే సత్తన్నతో సహా పలువురి కాంగ్రెస్ పార్టీ నాయకులకు రేవంత్ రెడ్డి ప్రశంసలు ఇంతటి నిబద్ధతకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక మెచ్చుకున్నట్టు తెలిపారు. స్థానిక నాయకులు తమ స్థాయిని మరిచి, పార్టీ సమిష్టిగా పనిచేయడం, ప్రతి డివిజన్లో నాయకత్వం సూచించడం పార్టీలో ఎంతో కొత్త ఉద్వేగాన్ని రేపుతోంది. నవీన్ యాదవ్ గెలుపుతో హైదరాబాద్లోని కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన దర్శకత్వాన్ని ముద్రించేందుకు రేవంత్ రెడ్డి వ్యూహం కనిపిస్తోంది. దీనిలో భాగంగానే భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు అహర్నిశలు ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం అభినందనీయమని సీఎం రేవంత్ రెడ్డి ఒక ప్రకటనలో మెచ్చుకున్నట్టు సమాచారం. ఎన్నికల్లో పనిచేసిన నాయకత్వ దృక్పథం.ఏదైనా పార్టీ విజయానికి భీష్మప్రయత్నం చేసే నాయకులు ప్రజాస్వామ్యానికి బలం. గండ్ర సత్యనారాయణ రావులో ఇవే లక్షణాలు కనిపించాయి. ఎన్నిక పూర్తి దశలో ఇంటింటిపై తిరుగుతూ ప్రకటించిన అభ్యర్థికి మద్దతు, పార్టీ సంక్షేమాన్ని వివరించడం, మిగిలిన పార్టీలను ప్రజల్లో బలహీనంగా చూపించడం కీలక మాస్టర్ స్ట్రోక్గా నిలిచింది.గండ్ర సత్యనారాయణ రావు నాయకత్వం పార్టీకి నవీన్ యాదవ్ గెలుపుకు ధీమా వ్యక్తం చేస్తుంది.ఈ ఎన్నిక మంత్రి, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ కార్యకర్తలు అందరినీ ఒకే వేదికపైకి తేచింది. పార్టీ అభ్యర్థిని మాత్రమే కాకుండా సమిష్టి కృషి, నాయకత్వ దృక్పథం, ప్రజలపై నమ్మకాన్ని కలిగించేవి ప్రజాస్వామ్య పాలనకు కీలకపాటాలు. గండ్ర సత్యనారాయణ రావు నాయకత్వం పార్టీకి కొత్త రుచి మెండుతోంది. ఇప్పుడీ రేసులో గెలుపు పుష్కలంగా ఉందన్న విశ్వాసం తేలిపోయింది. 100 మందికి పైగా భూపాలపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రముఖులు, కార్యకర్తలు హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నవీన్ యాదవ్ గెలుపు కోసం సమిష్టిగా కృషి చేస్తున్నారు. ఈ బృందం నియోజకవర్గంలో బలమైన సంఘ టోకెన్తో చురుకైన మద్దతు ప్రకటనతో పాటు, నవీన్ యాదవ్ విజయానికి అనుకూల వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రాచుర్యంలో నిమగ్నమైంది. స్థానిక లీడర్లను చేర్చుకుని, ఓటర్లలో మనసుకు హత్తుకునే సంఘీభావాన్ని పెంచేందుకు ఈ ఉత్సాహవంతుల అడ్డా విశేషంగా మారింది. నియోజకవర్గ శక్తిని నిగూఢంగా అనుసంధానం చేస్తూ పటిష్ఠమైన ప్రచారం ద్వారా ఎన్నికపై ప్రభావాన్ని వేస్తున్నారు. ఈ క్రమంలో సత్యనారాయణ రావు నాయకత్వ తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ప్రమాణీ, కార్యకర్తలకు ఆదర్శంగా నిలుస్తోంది. పార్టీ గెలుపు కోసం ఇలా సమిష్టి కృషి చేయడం ఆయన్ను ప్రాంతీయ రాజకీయాల్లో మెరుగైన నాయకుడిగా నిలబెట్టుతోంది.

# రామప్ప దేవాలయాన్ని సందర్శించిన హైకోర్టు జడ్జీలు





**వెంకటాపూర్/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయాన్ని శనివారం హై కోర్టు జడ్జీలు ఈ వి వేణుగోపాల్,నామవరపు రాజేశ్వర్ రావులు సందర్శించారు.ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ,ఉమా శంకర్ లు,అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను అందజేశారు.ఆలయ మండపంలో వారిని ఈఓ బిల్లా శ్రీనివాస్ శాలువాలతో సత్కరించారు.ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వివరించారు.వారి వెంట ములుగు భూపాలపల్లి జిల్లాల జడ్జీలు సూర్య చంద్ర కళ,రమేష్ బాబు,ఏటూరు నాగరం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ,ఆర్డీఓ వెంకటేష్, తహసీల్దార్ గిరిబాబు,సిఐలు సురేష్,శంకర్, ఎస్సై చల్ల రాజు,ఈఓ శ్రీనివాస్,బార్ అసోసియేషన్ సభ్యులు,కోర్టుసిబ్బంది,పోలీస్, రెవెన్యూ, దేవాదాయ, పురావస్తు,టూరిజం శాఖల సిబ్బంది, టూరిస్ట్ పోలీసులు తదితరులు ఉన్నారు.

# రైతులకు ప్రభుత్వం చేయూతనివ్వాలి

**హసన్పర్తి,నవంబర్-1(ప్రజాజ్యోతి):** మొంథా తుఫాన్ ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు డిమాండ్ చేశారు. శనివారం హసన్పర్తి మండలంలోని పలు గ్రామాల్లో సీపీఐ(ఎం) మండల కమిటీ బృందం పంటనష్టంపై ప్రత్యక్ష సర్వే నిర్వహించింది. ఈ సందర్భంగా గుమ్మడిరాజుల రాములు మాట్లాడుతూ తుఫాన్ కారణంగా మండలంలో వేల ఎకరాల పంటలు నీట మునిగిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పత్తి, మొక్కజొన్న, వరి వంటి పంటలు పూర్తిగా నాశనం అయిన ప్రాంతాల్లో ప్రభుత్వం తక్షణమే పంటనష్ట సర్వే పూర్తి చేసి, రైతులకు కనీసం ఎకరానికి 80 వేల రూపాయల నష్టపరిహారం అందించాలన్నారు. రైతుల జీవనోపాధి దెబ్బతిన్న నేపథ్యంలో తక్షణ చర్యలు తీసుకుని విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై ఇవ్వాలని, వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలని ఆయన కోరారు.సర్వేలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పుల్ల అశోక్, వేలు రజిత, జోరిక మొగిలి, తాళ్లపెల్లి జయ, ఐలయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు

## కమిషనర్ సుష్మ

**పరకాల, నవంబర్ 01, (ప్రజా జ్యోతి):** పట్టణ రహదారులపై చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పరకాల మున్సిపల్ కమిషనర్ కె. సుష్మ హెచ్చరించారు. పరకాలంలోని పలు ప్రాంతాలను చెత్త రహిత ప్రాంతాలుగా ప్రకటించినప్పటికీ, కొందరు నిర్లక్ష్యంగా చెత్త వేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారిపై మున్సిపల్ చట్టం ప్రకారం జరిమానాలు, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యతగా పేర్కొంటూ ప్రజలు సహకరించాలని కమిషనర్ సుష్మ పిలుపునిచ్చారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన
# మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నల్లబెల్లి /నవంబర్ 01(ప్రజా జ్యోతి ): నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి శనివారం నల్లబెల్లి మండల పరిధిలో జరిగిన పలు వివాహవేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.నల్లబెల్లి మండలం శనిగరం గ్రామానికి చెందిన మాజీ ఆర్ఎస్ఎస్ గ్రామ కోఆర్డినేటర్ మండల సమైక్య మాజీ అధ్యక్షురాలు ఊట్కూరి భాగ్యలక్ష్మి%-%చక్రపాణి దంపతుల కుమార్తె కీర్తన%-%కృష్ణ ల వివాహం గీసుకొండలోని పిడిఆర్ గార్డెన్ లో శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం రుద్రగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు అంబరగొండ సుమలత%-%రాజు ల కుమార్తె మనీషా%-%అనీష్ ల వివాహం గిర్నిబావిలోని వందన గార్డెన్ లో జరిగింది. ఈ వివాహ వేడుకలో పెద్ది సుదర్శన్ రెడ్డి గారు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ వివాహాలకు నల్లబెల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డా. బానోతు సారంగపాణి, పాక్స్ చైర్మన్ చెట్టు పల్లి మురళీధర్, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వర్ రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఉడుగుల ప్రవీణ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగా చారి, క్లస్టర్ ఇంచార్జి గందె శ్రీనివాస్ గుప్తా, మాజీ సర్పంచులు నానె బోయిన రాజారాం యాదవ్, ఊరటి అమరేందర్, వక్కల చంద్రమౌళి, చింతపట్ల సురేష్, మల్లాడి విజేందర్ రెడ్డి, తోటకూరి దేవేందర్, బానోతు మురళి, ఊట్కూరి అశోక్, మాజీ ఎంపీటీసీలు బోళ్ల రమేష్, సపావత్ దేవ్, గ్రామ పార్టీ అధ్యక్షులు మూరాల ప్రతాప్ రెడ్డి, సునావత్ దేవా, మాజీ సొసైటీ డైరెక్టర్ సట్ల శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కొండా సురేఖ కు మంత్రిగా కొనసాగే హక్కు లేదు

**- బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు**



వరంగల్ సిటీ, నవంబర్ 01 (ప్రజాజ్యోతి):వరదలతో వరంగల్ తూర్పు నియోజకవర్గం ప్రజలు అల్లాడుతుంటే స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాత్రం పట్టించుకోవడం లేదని, మీకు రాష్ట్ర మంత్రిగా కొనసాగే హక్కు లేదని బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. శనివారం నగరంలోని ఓసిటీ ప్రదీప్ రావు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని మైసయ్య నగర్, బీఆర్ నగర్, ఎన్ఎన్ నగర్, శివ నగర్, పెరుక వాడ, సంతోషిమాత కాలనీ, ఎస్సార్ సహ పలు కాలనీలు లోతట్టు ప్రాంతాలు వరదలతో మునిగిపోయాయి. భారీ నష్టం వాటిల్లినా సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు వచ్చి వరంగల్ తూర్పు నియోజకవర్గం వైపు కన్నెత్తి చూడలేదు. కొండా సురేఖ స్థానిక మంత్రిగా ప్రజలకు అండగా ఉండాల్సింది పోయి సీఎం పక్కన ఫోటోలకు ఫోజులిస్తున్నారు. మంత్రిగా ఉండి వరంగల్ తూర్పు నియోజకవర్గం ఏం తెచ్చారో తెలుపండి. నియోజకవర్గ ప్రజలను నిండా ముంచిన నీకు ఆ పదవిలో కొనసాగే నైతిక హక్కు లేదు. ఇలాంటి పరిస్థితిలోనైన మీ దందాలు పక్కన పెట్టి ప్రజలను పట్టించుకోండి. వరద ప్రాంతాల పరిశీలనకు వచ్చిన సీఎం పశ్చిమ నియోజకవర్గం లోనే తిరిగారు తప్ప పక్కనే ఉన్న మీ నియోజకవర్గం రాలేదంటే సీఎం దగ్గర మీ తరపతి ఎలాంటిదో తేటతెల్లమవుతుంది. వర్షాభావంతో నష్టపోయిన రైతులకు రాష్ట్ర ముఖ్యమంత్రి 10 వేలు నష్టపరిహారమని ప్రకటించారు. కానీ ఒక రైతుకు ఒక ఎకరానికి 50వేల రూపాయలు పెట్టుబడి అయితది. అందుచే రైతులకు తక్షణమే ఎకరానికి 50 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నగరంలో వరద ముప్పుకు గురైన ప్రజలకు తక్షణమే 25 వేల నష్టపరిహారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, ఆరూరి రమేష్, కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, వన్నాల వెంకటరమణ, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ తదితర మండల, డివిజన్, మోర్చాల అధ్యక్షులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సరోజిని సెంటర్ ఫర్ కౌన్సిలింగ్ ప్రారంభం

**- ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన కేయూ రిజిస్ట్రార్ రామచంద్రం**

**- సైకాలజిస్ట్ డాక్టర్ రాధా లోకేష్ దంపతులను అభినందించిన మేయర్ గుండు సుధారాణి**



వరంగల్ సిటీ, నవంబర్ 01 (ప్రజాజ్యోతి): వరంగల్ లోని శివ హాస్పిటల్ సమీపంలో కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ డాక్టర్ రాధా లోకేష్ ఏర్పాటు చేసిన సరోజినీ సెంటర్ ఫర్ కౌన్సిలింగ్ సెంటర్ ను కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ వి రామచంద్రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కౌన్సిలింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మనిషి ఒత్తిడికి గురి కాకుండా సరైన విధంగా కౌన్సిలింగ్ ఇవ్వడం వల్ల ఎంతో ప్రశాంతత కలుగుతుందని, మానసికంగా ఆరోగ్యంగా ఉండగలుగుతారని తెలిపారు. క్షణికావేశంలో ఎవరైనా ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడకుండా ఇలాంటి కౌన్సిలింగ్ సెంటర్ల ద్వారా తగిన విధంగా కౌన్సిలింగ్ తీసుకుంటే ఏ సమస్యలు ఉండవని కేయూ రిజిస్ట్రార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధా లోకేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వైద్యులు కే ఎస్ ఎస్ వరలక్ష్మి శివకుమార్, బచ్చు రాధాకృష్ణ, వేణుమాధవ్, నరేంద్రరావు, బుజేందర్రెడ్డి, రామ్ చందర్ తో పాటు ఆస్ట్రో గురు సుమన్ శర్మ, గోల్డెన్ ఓక్ ఇన్స్టిట్యూట్స్ చైర్మన్ గంట రవికుమార్, స్థానిక కార్పొరేటర్ తేజస్విని శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ నష్టంపై ఎమ్మెల్యే రైతులకు భరోసా

**నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 10 వేల సహాయం అందిస్తాం ఎమ్మెల్యే నాగరాజు**



పర్వతగిరి, నవంబర్ 01 (ప్రజాజ్యోతి): మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులు, ప్రజలకు అండగా ఉంటామని, ప్రభుత్వం తక్షణమే సహాయక చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు భరోసా ఇచ్చారు.వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని సోమారం మరియు వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద, కట్ర్యాల గ్రామాల్లో తుఫాన్ ధాటికి ఇండ్లు, పంటలు నష్టం వాటిల్లిన పొలాలను క్షేత్రస్థాయిలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రకటించిన ఎకరాకు 10వేల ఆర్థిక సహాయం నష్టపోయిన ప్రతి రైతుకు అందేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు.అధికారులు పారదర్శకంగా పనిచేసి ప్రతి రైతుకు పరిహారం అందేలా చూడాలని కోరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన ఎకరాకు 10,000 ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు.వెంటనే నష్టపోయిన రైతులు ,కౌలు రైతులకు కూడా పరిహారం అమలు అవుతుందని ఎవ్వరు అధైర్య పడొద్దని నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు.. ఈ ఆర్థిక సహాయం వరి, పత్తి పంటల రైతులకు తక్షణ ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. తుఫాన్ కోలుకోలేని దెబ్బకొట్టిదని గుర్తు చేసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే చేసి నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ఆదుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. క్షేత్రస్థాయిలో సమస్యలను అర్థం చేసుకుంటేనే ప్రభుత్వ సహాయం సమర్థవంతంగా అందించడానికి అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు. అందుకోసమని సీఎం రేవంత్ రెడ్డి వరద బాధితులను పరామర్శించేందుకు వస్తే సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న మెదడు లేని నాయకుడు కాంగ్రెస్ అసమర్థ పాలన అని అంటున్నారని వారికి కొంచమైన సిగ్గుండాలని ప్రకృతి విలయాన్ని ఎవ్వరు ఆపలేరని వారు అర్థం చేసుకోవాలని అన్నారు.గత ప్రభుత్వంలా మాటలు ఇచ్చి తప్పించుకునే ప్రభుత్వం మాది కాదని చేతల ప్రభుత్వం కాబట్టే తక్షణమే సహాయం ప్రకటించి నష్టపోయిన ప్రతి ఇంటిని ప్రతి ఒక్క కుటుంబాన్ని, రైతులు,కౌలు రైతులకు సైతం ఆదుకుంటామని తెలిపారు.సిగ్గులేని నాయకులు ప్రకృతి విలయాన్ని కూడా రాజకీయం చేయాలనుకోవడం సిగ్గుమాలిన పని అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్రావు, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జాటోతు శ్రీనివాస్ నాయక్, బానోత్ భాస్కర్, నరెడ్ల సంతోష్ కూసం రాంచందర్ సీనియర్ నాయకులు కార్యకర్తలుమరియు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు కొరకు సర్వే



వాజేడు, నవంబర్ 01, (ప్రజాజ్యోతి): ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోగల చెరుకూరు, చింతూరు,పేరూరు, ధర్మవరం, అయ్యవారిపేట పంచాయతీలలో నూతనంగా విద్యుత్ లైన్ లను ఏర్పాటు చేయడం కొరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ నేతృత్వంలో వాజేడు మండల విద్యుత్ శాఖ ఏఈ హర్షద్ అహ్మద్ సమక్షంలో శనివారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రాంత్ మాట్లాడుతూ మండలంలో ఏకర్లైయితే ప్రజలు విద్యుత్ సమస్యతో బాధపడుతున్నారో ఆ కుటుంబాలకు నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడం కొరకు భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ప్రత్యేక నిధుల నుండి మంజూరు చేయడం జరుగుతుందని, ఈ ఐదు గ్రామపంచాయతీలలో సర్వే నిర్వహించి విద్యుత్ సమస్య పరిష్కారం కొరకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెల్లం హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్కే కాజావలి, నల్లగాసి రమేష్ యాదవ్, కుర్సం కృష్ణమూర్తి, కోరం పగిడయ్య,రఘుపతి, తుమ్మ ఎర్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విశ్వబ్రాహ్మణ అమ్మాయి వివాహానికి 65000 ఆర్థిక సహాయం



**పాలకుర్తి నవంబర్ 01/ ప్రజా జ్యోతి /**
మండల కేంద్రానికి చెందిన నిరుపేద విశ్వ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన మరోజు బిష్మా చారి ( అంధుడు), ఉపేంద్ర దంపతుల కుమార్తె జ్యోతి వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన స్వర్ణకార సంఘం సభ్యులు అందుదు శంకరాచారి తన కుమార్తె వివాహం కోసం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న తరుణంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం సభ్యులు తక్షణమే స్పందించి 65,000=00(అరవై ఐదు వేల రూపాయలు) ఆర్థిక సహాయం శనివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి మహేశ్వరం బ్రహ్మచారి, సభ్యులు కొల్లోజు శ్రీనివాసాచారి,జనగామ పట్టణ అధ్యక్షులు వలబోజు చక్రపాణి, ప్రధానకార్యదర్శి సరాబోజు ఆంజనేయులు, మండల సీనియర్ నాయకులు శ్రీపాద ఉప్పలాచారి, పెండోట వెంకటాచారి , పట్టణ అధ్యక్షులు ముత్తోజు రాజు, శ్రీపాద శ్రీరాములు, కొండపర్తి విష్ణు తదితరులు పాల్గొన్నారు.


# కీర్తిశేషులు కాసాని మల్లయ్య యాదవ్ రెండో వర్ధంతి

**-సహస్ర ఫౌండేషన్ ద్వారా అన్నదానం చేసిన కుమారుడు కాసాని రంజిత్ యాదవ్**



**చెన్నారావుపేట నవంబర్ 1 (ప్రజా జ్యోతి):** మండలం లోని జల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు కాసాని మల్లయ్య యాదవ్ మరణించి శనివారానికి రెండో వర్ధంతి సందర్భంగా తన కుమారుడు కాసాని రంజిత్ యాదవ్ తల్లి రమ కలిసి ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తన తండ్రి జ్ఞాపకాలు తమ గుండెల్లో తీపి గుర్తులుగా తన ప్రతి అడుగు ఘమనంగా మంచి కి మారుపేరుగా నిలిచిన తన తండ్రి ఆదర్శాలు ఆశయాలకు తాను స్ఫూర్తిగా నిలబడుతానని ఈరోజు అనగా శనివారం నాడు సహస్ర ఫౌండేషన్ ద్వారా వరంగల్ అనాథ పిల్లలకు మరియు నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తన తండ్రి చిన్ననాటి నుండి వ్యవసాయ పనులు చేసుకుంటూ భార్య రమ కుమారుడు రంజితులను ఎంతో ఆప్యాయంగా చూసుకుంటూ జీవనం సాగించే క్రమంలో గుండెపోటుతో అకాల మరణం చెందడం ఆ కుటుంబాన్ని తీవ్రంగా కలిచివేసింది తన తండ్రి ఆశయాలకు అనుగుణంగా నిరుపేదలకు,నిర్భాగ్యులకు, అనాథ పిల్లలకు అన్నదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందని వారి కుటుంబ సభ్యులు తెలిపారు.

# ప్రభుత్వ భూముల సర్వే వివరాలు కోరిన బీజేపీ నాయకుడు



**గణపురం ప్రజాజ్యోతి నవంబర్01:** మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములతో పాటు నిషేధిత పంచరాయి భూముల సర్వే నంబర్ల వివరాలను పొందేందుకు భారతీయ జనతా పార్టీ గణపురం మండల ఉపాధ్యక్షుడు మాదసు మొగిలి గౌడ్ సమాచార హక్కు చట్టం%-%20005 కింద దరఖాస్తు సమర్పించారు.ప్రజా ప్రయోజన దృష్ట్యా ఈ భూముల వివరాలు స్పష్టంగా ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. ప్రభుత్వం అనుమతించని విధంగా కొంతమంది ప్రభావశీలులు ఈ భూములను ఆక్రమిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో, అసలు యజమానుల వివరాలు, రికార్డులు, సర్వే నంబర్ల పరిధి వివరాలను సంబంధిత శాఖల నుంచి కోరినట్టు ఆయన తెలిపారు. సమాచారం లభించిన తర్వాత ప్రజలకు పూర్తి స్థాయిలో వివరణ ఇస్తానని మొగిలి గౌడ్ వెల్లడించారు.

# సీఎం ఆదేశాల మేరకు వరద బాధితులకు ఆర్థిక సహకారం

**- నగర మేయర్ గుండు సుధారాణి- వరద ప్రభావిత ప్రాంతాల్లో వేగవంతంగా శానిటేషన్ పనులు**

**- 29వ డివిజన్ లో వరద ప్రభావిత ప్రాంతాల్లో మేయర్ క్షేత్ర స్థాయి పర్యటనలు**



**వరంగల్ సిటీ, నవంబర్ 01(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరద ప్రభావిత బాధితులకు ఆర్థిక సహకారం అందించుటకు చర్యలు తీసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29వ డివిజన్ లోని ఎస్ సి కాలనీ, బాబీ ఫంక్షన్ హాల్ ప్రాంతం, రఘునాథ కాలనీ ప్రాంతాల్లో శనివారం క్షేత్ర స్థాయిలో సందర్శించి సమర్థవంతంగా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వరద బాధితులకు ఆపన్న హస్తం అందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం నగరంలో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు భరోసా కల్పించారని, వరద వెళ్లిపోయిన అనంతరం కాలనీలలో గృహాల్లో బురదతో పాటు చెత్త చెదారం, వర్షం వల్ల నీళ్ళలో కొట్టుకు వచ్చిన వస్తువులు, క్రిమి కీటకాలు తొలగించుటకు అధికారులు అవసరం మేరకు యంత్రాలు, సిబ్బందిని వినియోగించి యుద్ధ ప్రతిపాదికన పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు. వరద ప్రభావం వల్ల దెబ్బతిన అంతర్గత రోడ్లు, డ్రైన్ లకు సంబంధించిన అంచనాలను తయారు చేయాలని ఎస్ ఈ ని మేయర్ ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశం మేరకు భారీ వర్షాల వల్ల కూలిపోయిన ఇళ్లకు బాధితులకు నష్టపర పరిహారం అందజేయాలన్నారు. ముఖ్యమంత్రి సూచించినట్లు వరద ప్రభావానికి గురైన దారిద్ర్య రేఖకు దిగువనున్న కుటుంబాలకు ఒక నెల రేషన్ సరుకులు అందివ్వాలని, కూలిపోయిన ఇండ్లకు రూ.15 వేలు నష్టపరిహారం అందించేందుకు డివిజన్ లలో ముంపుకు గురైన గృహాల సమగ్ర సమాచారాన్ని తహసీల్దారులు, వార్డు అధికారులు క్షేత్ర స్థాయిలో సంయుక్తంగా పరిశీలించి నమోదు చేసి నష్టాన్ని అంచనా వేయాలని పూర్తి స్థాయి పరిశీలన అనంతరం ఆయా గృహ యాజమాన్యాలకు ప్రభుత్వం పరిహారాన్ని చెల్లిస్తుందని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ సత్యనారాయణ, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఎం హెచ్ ఓ డా.రాజేష్, ఈఈ రవి కుమార్, ఆర్ఓ శ్రీనివాస్, డిఈ రాగి శ్రీకాంత్, ఆర్ ఐ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన జంటను ఆశీర్వదించిన గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు పెద్దలు



**గణపురం ప్రజాజ్యోతి నవంబర్01:** గణపురం మండలం చాతారాజు పల్లి కొండపర్తి శంకరయ్య నిర్మల కుమారుడు ప్రదీప్ శిరీష పెళ్లి వేడుకలు వరంగల్ నగరం లో జరుగగా మాజీ ప్రజాప్రతినిధులు చాతారాజు స్వప్న శ్రీధర్ మహ్మద్ రుకీయ అస్లాం పాషా గ్రామపెద్దలు కాముటం ప్రసాద్ శ్రీలత చాతారాజు రవీందర్ బిక్షపతి మంకు రత్నాకర్ రావు దుబాసి రవీందర్ విడిదినేని మమత,రమ శంకర్ అందరు తరలివెల్లి నూతన వదువరులను ఆశీర్వదించారు.

# ఇందిరమ్మ ఇల్లు - పేదోడి జీవిత కళ

**- దశాబ్ద కాలం తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం లో నెరవేరిన చిరకాల కోరిక పేదోడి సొంతింటి నిర్మాణం**

**-ఇందిరమ్మ ఇల్లు గృహ నిర్మాణ భూమి పూజ చేసిన స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య**



**ప్రజా జ్యోతి జఫర్ గఢ్నవంబర్ 01:** జఫర్గఢ్ మండల కేంద్రంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినటువంటి ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో స్థానిక శాసనసభ్యులు శ్రీ కడియం శ్రీహరి చేతుల మీదుగా ప్రొసీడింగ్ కాపీ అందుకున్న బండ్ల సుదర్శన్ నూతన గృహ నిర్మాణానికి భూమి పూజలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు తో కలిసి స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య పాల్గొని కొబ్బరికాయ కొట్టి ముగ్గు పోసి అనంతరం మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం లబ్ధిదారును ఉద్దేశించే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం ఇచ్చే నియమ నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణం చేసుకొని ఎటువంటి సాంకేతిక ఆటంకాలు రాకుండా గృహ నిర్మాణం చేసుకొని ఇందిరమ్మ రాజ్యంలో సంతోషంగా నీ కుటుంబం ఉండాలని.... అలాగే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మీ ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు అన్నెబోయిన బిక్షపతి, మోహన్ రావు, జ్యోతి యాకయ్య, మొగిలి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ్ సాగర్ కు ఘన నివాళులు

**- ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షుడు భద్రయ్య**



**వెంకటాపూర్ నవంబర్ 1 (ప్రజాజ్యోతి):**జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కమిటీ ప్రధాన కార్యదర్శి లతా సాగర్ భర్త ప్రేమ్ సాగర్ శనివారం ఉదయం మృతి చెందాడు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నల్లగుంట గ్రామంలో జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి)రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ళ భద్రయ్య వారి కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి నివాళులు అర్పించారు.ప్రేమ్ సాగర్ మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు.వారి వెంట జిల్లా అధ్యక్షుడు పెట్టెం రాజు, జిల్లా ప్రధానకార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు,వెంకటాపూర్ మండల అధ్యక్షుడు ఎనబోతుల రాజు, ములుగు మండల అధ్యక్షుడు వీరమల్ల రాము,నల్లగుంట మాజీ ఎంపీటీసీ చర్లపల్లి సతీష్ గౌడ్ జిల్లా,మండల నాయకులు తదితరులు ఉన్నారు.

# హేమాచల క్షేత్రంలో భక్తుల రద్దీ

మంగపేట, నవంబర్ 01(ప్రజాజ్యోతి):



రెండవ యాదగిరిగుట్టగా ప్రసిద్ధి గాంచిన మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయానికి శనివారం భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం స్వామి వారి ఆలయ సమీపంలోని చింతామణి జలధార, ఎద్దుముక్కు ప్రాంతాలను సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన భక్తుల గోత్ర నామాలతో ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి, స్వామి వారి తీర్థప్రసాదాలు అందించి, ఆలయ చరిత్రను, శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి మహిమల గురించి భక్తులకు వివరించారు. ఆలయ అర్చకులు, భక్తులు, అలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బలవన్మరణానికి పాల్పడ్డ సబ్ ఇన్స్ పెక్టర్

వరంగల్ సిటీ, నవంబర్ 01(ప్రజాజ్యోతి):కుటుంబ కలహాలు తాళలేక ఓ ఎస్ఐ ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాలలోకెళితే నర్సంపేట పట్టణానికి చెందిన ఎండి ఆసిఫ్(57) ప్రస్తుతం చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో స్పెషల్ బ్రాంచ్ సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. అయితే గత కొంతకాలంగా ఆసిఫ్ కుటుంబ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో మనస్థాపానికి గురైన ఎస్ఐ ఆసిఫ్ శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఎంజిఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శనివారం మృతి చెందాడు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని ఆసుపత్రి వైద్యులు తెలిపారు.



# అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన ఎంపీడీవో అద్వైత

**. అయోధ్య నగర్, మన బోతుల గడ్డ అంగన్వాడి కేంద్రాల పరిశీలన**

ఖానాపూర్, నవంబర్ 1,(ప్రజాజ్యోతి):ఖానాపూర్ మండలం అయోధ్య నగర్ పరిధిలోని గంగాదేవి తండా, మనుబోతుల గడ్డ అంగన్వాడీ కేంద్రాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత శనివారం పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాలలో అందజేస్తున్న పౌష్టిక ఆహారం, నిర్వహణ తీరును పరిశీలించారు. అంగన్వాడి కేంద్రాలలో శిశు సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆయా కేంద్రాల టీచర్, ఆయాలకు సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో ప్రస్తుతం అందజేస్తున్న పౌష్టికాహారం, నిర్మల తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లల రక్షణ పై ప్రత్యేక దృష్టి సారించాలని, అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు.



# రైతులకు అందుబాటులో మన గ్రోమోర్ సెంటర్

భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 1 (ప్రజా జ్యోతి):రైతులకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా అందుబాటులోకి మన గ్రోమోర్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఏవో సతీష్ పేర్కొన్నారు. శుక్రవారం భూపాలపల్లి లో ఏర్పాటుచేసిన మన గ్రోమోర్ స్టోర్ ను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన వ్యవసాయ సేవలను అందించడమే మన గ్రోమోర్ స్టోర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నాణ్యమైన ఉత్పత్తులు రైతులకు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎమ్ ఎమ్ సునీల్ రావు, ఆర్ ఎ సి శ్రీకాంత్ రిటైల్ స్టోర్ మేనేజర్ రామకృష్ణ పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.




# వర్షాల వల్ల కలిగిన నష్టాలపై శాఖల వారీగా నివేదికలను త్వరగా సమర్పించండి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**





వరంగల్ జిల్లా కలెక్టరేట్ నవంబర్ 01 (ప్రజా జ్యోతి):

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల కలిగిన నష్టాలపై శాఖల వారీగా నివేదికలు త్వరగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయి తో కలిసి భారీ వర్షాల కారణంగా జిల్లా వ్యాప్తంగా వాటిల్లిననష్టాల మీద వరంగల్ జిల్లావ్యాప్తంగా, జిల్లాలోని జిడబ్ల్యు ఎంసీ పరిధిలో వివిధ శాఖ ల వారీగా తయారు చేయాల్సిన నివేదికలు, తీసుకోవలిసిన చర్యల గురించి అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాల వల్ల జరిగిన నష్టం పై పూర్తిగా నష్టం జరిగిన, పాక్షికంగా నష్టం జరిగిన గృహాలు వివరాలు, జలమయమైన గృహాలు, కూలిపోయిన గుడిసెల నష్టం వివరాలను ప్రధానంగా వరంగల్ ఖిలా వరంగల్ నగరాల్లో ఇంటింటికి వెళ్లి నష్టం వివరాలు నమోదు చేసి సోమవారం నాటికి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన పంట నష్టం, మత్స్య సంపద నష్టం, లైవ్ స్టాక్ నష్టం, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి రోడ్లు, జాతీయ రహదారుల, విద్యుత్ కు సంబంధించి పడిపోయిన కరెంట్ పోల్స్, ట్రాన్స్ఫార్మర్స్, జరిగిన విద్యుత్ లైన్లు వివరాలు, ప్రభుత్వ విద్యాసంస్థలు, పాఠశాలలో అంగన్వాడి భవనాలు, కమ్యూనిటీ హాల్స్ గ్రామ పంచాయతీ భవనాలకు జరిగిన నష్టం, భారీ మధ్య చిన్న తరహా నీటి పారుదలకు జరిగిన నష్టం, మంచినీటి సరఫరా ట్యాంకులకు పైప్లైన్ లకు జరిగిన నష్టం వివరాలను ప్రభుత్వం నుండి నిర్దేశించిన ప్రొఫార్మాలు క్షేత్ర స్థాయిలో ఫోటోలతో సహా సేకరించి త్వరితంగా సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. క్లౌడ్ బరస్ట్‌నిత్యకృత్యమైనందున ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వానికి సమర్పించుటకు గాను జిల్లా, మండల స్థాయి తాత్కాలిక, శాశ్వత, చేపట్టే ఉపశమన చర్యలపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. బల్దియా కమిషనర్ చాహత్ బాజ్పాయ్ మాట్లాడుతూ వరంగల్ నగరంలో భారీ వర్షాలకు చేరడం వల్ల అనేక కాలనీల లోని గృహాలు జల మయ్యాయని, వాటి వివరాలతో పాటు నగరం లోని రహదారులు నష్టం ఫిల్టర్ బెడ్లలో మోటార్లకు జరిగిన నష్టం కమ్యూనిటీ బావులు నీటి సరఫరా కు జరిగిన నష్టం వివరాలు కూడా అధికారులు సేకరించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, ఆర్డీవోలు సుమ, ఉమారాణి సంబంధిత శాఖల తదితరులు పాల్గొన్నారు.

# ఇటీవల కాలం చేసిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి

**మనోధైర్యం చెప్పిన కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు సూరం వీరేందర్**

ప్రజా జ్యోతి కొత్తపల్లి గోరి నవంబర్ 1:



కొత్తపల్లి గోరి మండల కేంద్రానికి చెందిన జానపద కళాకారుల సంఘం జిల్లా నాయకులు నిమ్మల రాజు తల్లి గారు క్రీ.శే నిమ్మల రాజక్క గారు ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు సూరం వీరేందర్ శనివారం స్థానిక నాయకులతో కలిసి, రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అలాగే 50కేజీల బియ్యం అందించి అండగా ఉంటామని భరోసా కల్పించారు.అనంతరం ఆయన ఇటీవల మండల కేంద్రంలో మరణించిన రాచర్ల కాంతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వైనాల ప్రభాకర్, ఈర్ల శ్యామ్, సాదు బిక్షపతి, తోట రామకృష్ణ, దుమాల అంకుస్, గోనె ప్రకాష్, దుమాల కిషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలి

**-రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**






వరంగల్ జిల్లా కలెక్టరేట్ నవంబర్ 01 (ప్రజా జ్యోతి):

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు- ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజక వర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని, కేటగిరీ %ూ% లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ బి. లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితా లో నమోదు కాబడిన వారు, కేటగిరీ సి. లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ డి. లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. మొదట కేటగిరి ఏ. జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవడం జరుగుతుందని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షల ఓటర్లను నిర్ధారించడం జరిగిందని, మిగిలిన 12 లక్షల ఓటర్ల నిర్ధారణ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కేటగిరి సి, క్యాటగిరి డి లలోని ఓటర్లను కేటగిరి ఏ. కు మ్యాపింగ్ చేసే ప్రక్రియను మెరుగు పరచాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ చాహత్ బాజ్పాయ్, అదనపు కలెక్టర్ జి సంధ్యా రాణి, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సుమా ఉమారాణిలు, వరంగల్, వర్ధన్నపేట తహసీల్దార్లు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ డి టి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో వరద ముంపు శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టండి

**- నగర మేయర్ గుండు సుధారాణి**

**- బల్దియా ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ ఇరిగేషన్ విభాగాలతో సమన్వయ సమావేశం**

**- సమగ్ర సమాచారంతో స్ట్రామ్ వాటర్ డ్రైన్ లకు డిపిఆర్ సిద్ధం చేయాలన్న మేయర్**

**వరంగల్ సిటీ, నవంబర్ 01(ప్రజాజ్యోతి):** నగరంలో వరద ముంపు శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఇంజనీరింగ్, ఇరిగేషన్ టౌన్ ప్లానింగ్ విభాగాలతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు మేయర్ తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వరంగల్ ప్రాంతానికి సంబంధించి ఖిలా వరంగల్ నుండి రామన్న పేట, పోతన నగర్ రోడ్డు వరకు, అక్కడి నుండి అలంకార్ అక్కడి నుండి చివరగా ముచ్చర్ల నాగారం చెరువు వరకు అని అట్టి చెరువుకు సమాంతరంగా ఉన్న డ్రైన్ ఏంటి అని భవిష్యత్తులో క్లౌడ్ బరస్ట్ (మేఘాల విస్ఫోటనం) జరిగితే,ఒకవేళ 40 సెంటీమీటర్ లు దాటి వర్షపాతం నమోదు అయ్యే క్రమంలో అందుకు సన్నద్ధంగా డిజైన్ లను రూపొందించాలని అన్నారు. ఇటీవల నగర పర్యటనలో ముఖ్యమంత్రి సూచించిన విధంగా ఎంతటి వర్షపాతాన్ని ఐనా తట్టుకొని నిలిచేలా డి పి ఆర్ సిద్ధం చేయాలని, హన్మకొండ పరిధికి సంబంధించి వడ్డేపల్లి చెరువు నుండి ఊర చెరువు అక్కడినుండి నయీమ్ నగర్ అక్కడి నుండి కెనాల్ యు టి అక్కడి నుండి అంతిమంగా ముచ్చర్ల నాగారం చెరువులోకి దీనికి సంబంధించిన మొత్తం పరివాహక ప్రాంతం



తోపాటు కట్ట మల్లన్న చెరువు నుండి వరంగల్ చిన్న వడ్డేపల్లి చెరువు అక్కడి నుండి కోట చెరువు అక్కడి నుండి చివరగా ముచ్చర్ల నాగారం చెరువు వరకు దీని యొక్క పరివాహక పరిధి వరకు, ఈ మూడు నాలా మార్గాలు నగరం నుండి వెళ్ళే ప్రధాన నాలాలు అని, మూడు చెరువుల నుండి వచ్చే నాలా లను క్షుణ్ణంగా పరిశీలించి ప్రస్తుతం ఉన్న నాలాలు ఎంతవరకు వరదలను తట్టుకోగలవని, ఇంతకంటే ఎక్కువ వరద వచ్చే క్రమంలో వాటిని తట్టుకొని నిలిచేలా శాశ్వత వరద నీటి సమస్యల పరిష్కారానికి డిపిఆర్ సిద్ధం చేయాలని ఈ సందర్భంగా అధికారులకు మేయర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, బల్దియా ఈఈ రవి కుమార్, ఇరిగేషన్ ఈఈ కిరణ్, డిఈ లు హర్షవర్ధన్, మధుసూదన్, ఏ సి పి లు రజిత, ప్రశాంత్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# చింతలపల్లి గ్రామంలో విషాదం...బాత్రూమ్ గోడ కూలి విద్యార్థి నవదీప్ యాదవ్ మృతి

**-శోకసంద్రంలో తల్లిదండ్రులు**

**సంగెం,నవంబర్01(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా సంగెం మండలం చింతలపల్లి గ్రామంలోవిషాద ఘటన చోటుచేసుకుంది.గ్రామంలోని యాదవవాడలో శనివారం రోజున స్కూల్ కి వెళ్లకుండా ఇంటి వద్దనే ఆటలు ఆడుకుంటూ ఇంటి ప్రక్క గల దారి వెంట దుకాణం కు వెళ్లు క్రమంలో దారి ప్రక్కనే గల పొరుగింటి వారైనా బన్న రమేష్ గారి బాత్రూం గోడ కూలి పిల్లవాని మీద పడడంతో తలలో తీవ్ర రక్తస్రావం కావడం వలన వేల్పుల నవదీప్ యాదవ్ తండ్రి సాంబరాజు(11) హైలో హిం పాఠశాలలో 5వ తరగతి చదివే విద్యార్థి మృతి చెందాడు. దీంతో ఆకుటుంబంలో విషాదం



నెలకొంది. వివరాలలోకి వెళితే..బాత్రూమ్ గోడ వర్షాలతో బాగా తడిసిపోయింది. చిన్నారి నవదీప్ యాదవ్ ఆ గోడ ప్రక్కన్న నిల్చున్నాడు.అయితే గోడ ఉన్నఫళంగా కుప్పకూలింది.ఇటుకలు చిన్నారి నవదీప్ పై పడటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే నవదీప్ తండ్రి సాంబరాజు వెంటనే కొడుకును ఆసుపత్రికి తీసుకెళ్లాడు అప్పటికే నవదీప్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.నవదీప్ తల్లిదండ్రులు రోదిస్తున్న తీరు చింతలపల్లి గ్రామాన్నే కంటతడి పెట్టించింది.

# సబ్సిడీ వ్యవసాయ పనిముట్లను రైతులకు అందించిన- ఎంపీడీవో

**పలు పాఠశాలలను సందర్శించన**

**మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలి - ఎంపీడీవో**



**పలిమెల నవంబర్ 1 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలంలోని పలు గ్రామపంచాయతీల లోని రైతులకు సబ్సిడీపై వచ్చిన వ్యవసాయ పనిముట్లు శనివారం రోజున ఎంపీడీవో సాయి పవన్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. వాటర్ షెడ్ కాంపోనెంట్ నుండి సబ్సిడీ పై వచ్చే వ్యవసాయ పనిముట్లను మండల పరిధిలోని ముకునూరు, దమ్మూరు, పలిమల మరియు పంకెన గ్రామాలలోని రైతులకు ఎంపీడీవో సాయి పవన్ అందించడం జరిగింది. తదనంతరం ఎంపియుపిఎస్ పలిమెల మరియు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో మంచి విద్యను విద్యార్థులకు అందించాలని మరియు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి పవన్, ఏపీఓ శ్రీకాంత్, టెక్నికల్ ఆఫీసర్ సాంబశివరావు, పంచాయతీ కార్యదర్శులు శ్రీధర్, వినయ్, కృష్ణ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# రైతులకు భరోసా ఇవ్వాలి పునరుద్ధరణ పనులను వెంటనే చేపట్టండి

**స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి**

**శాఖల వారీగా నివేదిక లని త్వరగా సమర్పించండి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 01 (ప్రజాజ్యోతి) :** అకాల వర్షాల వల్ల కలిగిన నష్టాల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో అధికారులు రైతులకు భరోసా కల్పించాలని స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల జరిగిన నష్టాల మీద శాఖల వారీగా తీసుకోవలిసిన చర్యల గురించి శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల అధికారులతో స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన నష్టాలను వివిధ శాఖల అధికారులు పక్కాగా అంచనా వేయాలన్నారు. పూర్తిగా తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అధికారులు ఆ దిశగా క్షేత్ర స్థాయిలో పరిశీలనలు చేయాలన్నారు. రైతులకు భరోసా ఇవ్వాలని, కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం కావాలని, కొన్న ధాన్యం మిల్లులకి రవాణా చేసి, మిల్లు యాజమాన్యం త్వరగా బస్తాలను దింపుకునేలా అధికారులు పర్యవేక్షణ జరగాలన్నారు. దెబ్బ తిన్న పిఆర్, ఆర్ అండ్ బి రోడ్ లను, కొట్టుకొనిపోయిన కల్వర్టులకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలన్నారు. నష్టాల అంచనాతో పాటు యాసంగి సాగుకి రైతులకు ఇబ్బందులు కలగకుండా యాక్షన్ ప్లాన్ ఉండాలన్నారు. చాలా గ్రామాలకు రాకపోకలు ఆగిపోయాయని, రవాణా పరంగా రోడ్ కనెక్టివిటీని వెంటనే పునరుద్ధరించాలన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ వర్ష ప్రభావం వల్ల జిల్లాలో వాటిల్లిన నష్టాన్ని వివిధ శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలనలు జరిపి త్వరగా నివేదికలను రూపొందించాలన్నారు. పిఆర్,ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖల అధికారులు క్షేత్ర స్థాయి సందర్శనకి వెళ్ళినప్పుడు జరిగిన నష్టాన్ని ఫోటోలతో సహా సబ్మిట్ చేయాలన్నారు. శాశ్వత, తాత్కాలికంగా చేయాలిసిన మరమ్మత్తులకై తగు చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీకి సంబంధించి ప్రతీ వార్డును సందర్శించి జరిగిన నష్టాన్ని అంచనా వేయాలన్నారు. విద్యుత్ కి సంబంధించి పడి పోయిన కరెంట్ పోల్, ట్రాన్స్ఫర్ లను త్వరగా గుర్తించి మరమ్మత్తులు చేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అత్యంత ప్రాధాన్యంగా చేయాలిసిన మరమ్మత్తుల వివరాలను శనివారమే అందించాలన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, పిఆర్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ తదితర శాఖల కు సంబంధించి ఇప్పటివరకు చేసిన అంచనా వివరాలను శాసనసభ్యులు, కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్, ఆర్డీ వోలు గోపిరామ్, వెంకన్న, డిఆర్డీఓ పీడీ, వ్యవసాయ, ఉద్యానవన, పి ఆర్, ఇరిగేషన్ మార్కెటింగ్, సివిల్ సప్లై తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



# గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ నాయకులు

**ప్రజా జ్యోతి జఫర్ గఢ్నవంబర్ 01:**మండల కేంద్రమైన జఫర్ గడ్ లో స్థానిక రైస్ మిల్ యజమాని గందె సీతారాములు కుమారులు నూతనంగా నిర్మించుకున్న గృహ ప్రవేశ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా మరియు జనగాం జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్రావు,తోట సంపత్ కుమార్ ,బెలిదె వెంకన్న,ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ , గన్ను నర్సింహులు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ బిజిల నవీన్. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పోకల లింగయ్య మరియు ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాజూరి గోపయ్య తదితరులు పాల్గొని గందె మురళి-సోమన్న దంపతులను ఆశీర్వదించారు.



## నూతన వదువరులను ఆశీర్వదించిన మున్నూరుకాపు సంఘము నాయకులు

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్01:** గణపూరం మండల కేంద్రనికి చెందిన సాదునేని సునీత దేవి శ్రవణ్ కుమార్ కుమారుడు సాయి నిశాంత్ ఐశ్వర్య వివాహం హైదరాబాద్ కొంపెల్లి ఎం ఎస్ ఆర్ కన్వెన్షన్ హాలులో జరుగగా గణపురం మండల మున్నూరుకాపు సంఘము అధ్యక్షులు పుప్పాల దీపక్ పటేల్ జంగిలి శ్రీనివాసరావు పటేల్ డాక్టర్ గీతరాణీ జంగిలి మోహినిదేవి ములుగు జిల్లా బిజెపి అధ్యక్షులు బలరాం డాక్టర్ హనుమంతరావు సిరంగి రాజేశ్వర్ రావు రాకేష్ కుమార్ తదితరులు వివాహానికి హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు.



## సింగరేణి జి.ఎం పై బార్ అసోసియేషన్ సభ్యులు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము

**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, నవంబర్ 1:** టీ.బీ.జీ.కే.ఎస్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య మరియు సెంట్రల్ జాయింట్ సెక్రటరీ రత్నం అవినాష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, బార్ అసోసియేషన్ వారు చేసిన వ్యాఖ్యలు అత్యంత అనుచితమైనవి, బాధ్యతారాహిత్యమైనవి అని తెలిపారు. అలాంటి వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని, అలాగే జి.ఎం కి పబ్లిక్‌గా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల కోసం నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను తాత్కాలిక కోర్టు కోసం అడగడం సరైన పద్ధతి కాదు, కానీ ఆ విషయంపై జిఎం గారిని వ్యక్తిగతంగా హెచ్చరించడం లేదా దూషించడం తగదు అని వారు స్పష్టం చేశారు. విద్వాంసులైన లాయర్లు వ్యక్తిగత విమర్శలు చేయకుండా, సమాజంలో గౌరవాన్ని కాపాడే విధంగా వ్యవహరించాలి అని టీబీజీకేఎస్ నాయకులు సూచించారు. సింగరేణి కార్మిక వర్గం తరపున టీబీజీకేఎస్ బార్ అసోసియేషన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, అలాంటి అనుచిత ప్రవర్తనను భవిష్యత్తులో ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరిస్తున్నాము. ఈ సమావేశంలో దేవరకొండ మధు, బాసర పెల్లి కుమారస్వామి, బ్రాంచ్ సెక్రటరీ వెంకట్రాజ్యం మరియు అన్ని గనుల పిట్ సెక్రటరీలు పాల్గొన్నారు .సింగరేణి కార్మికులు మరియు అధికారులు మధ్య పరస్పర గౌరవం, సఖ్యత కొనసాగాలనే లక్ష్యంతో టీబీజీకేఎస్ కృషి చేస్తుందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.



## వేగవంతంగా బురద తొలగింపు పనులు చేపట్టండి

**- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**- నగరంలోని పలు వరద ముంపు ప్రాంతాల్లో పర్యటన**

**వరంగల్ సిటీ, నవంబర్ 01(ప్రజాజ్యోతి):** వేగవంతంగా బురద తొలగింపు పనులు చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శనివారం హన్మకొండ పరిధి లోని వాజ్ పేయి కాలనీ, టీవీ టవర్ కాలనీ, ప్రగతి నగర్, వివేక్ నగర్, అమరావతి నగర్, సమ్మయ్య నగర్ వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి పునరుద్ధరణ పనులు చేపట్టడానికి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వరద ప్రభావం వల్ల దెబ్బతిన్న ఇళ్లతో పాటు ఏర్పడ్డ నష్టాన్ని అంచనా వేయాలని అన్నారు. యంత్రాలతో పాటు పెద్ద సంఖ్యలో సిబ్బంది వినియోగించి ఏర్పడ్డ చెత్తతో పాటు బురదను వేగవంతంగా తొలగించాలని, లేకుంటే వ్యాధుల సంక్రమణ జరుగుతుందని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పలు కాలనీల్లో సరఫరా అవుతున్న తాగునీటిని పరిశీలించి కలిషితం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఈఈ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# దేశ గౌరవాన్ని నాయకులపై ప్రేమను అందనంత ఎత్తుకు చేర్చిన అభిమాని బండి చైతన్య రెడ్డి

**-ఉమా లింగల పాస్ పర్వతంపై జాతీయ జెండా ఎగరవేసి దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన యువకుడు చైతన్య రెడ్డి**

**-తాను అభిమానించే నాయకులు పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు యశస్విని రెడ్డి, టిపీసీసీ ఉపాధ్యక్షులు**

**-ఝాన్సీ రెడ్డి ఫోటోలను పర్వతంపై జాతీయ జెండాతో పాటు ప్రదర్శించి అభిమానాన్ని చాటుకున్న యువకుడు**

**-అభిమాననికి హద్దులు ఉండవు అని నిరూపించిన యువకుడు**



**రాయపర్తి నవంబర్ 1 ప్రజా జ్యోతిః** ప్రపంచంలో అత్యంత ఎత్తైన ప్రాంతాల్లో ఒకటైన ఉమలింగ్లా పాస్ పర్వతంపై జాతీయ జెండాను ఎగురవేసి దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన యువకుడు బండి చైతన్య రెడ్డి. ఆయన సాహసయాత్రలో భాగంగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, అలాగే టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫోటో లను కూడా అక్కడ ప్రదర్శించడం ద్వారా తాను నమ్మిన నాయకుల పట్ల ఉన్న గాఢమైన అభిమానం, ఆరాధనను ప్రతిబింబించారు. నిజాయితీగా, ప్రజల కోసం కష్టపడే నాయకులు ఉన్నప్పుడు వారి పట్ల ప్రజలు చూపించే అభిమానానికి హద్దులు ఉండవు అన్న మాటకు ఇది నిజమైన నిదర్శనం. సాహసమే ఊపిరిగా, దేశభక్తి తాలూకు తపనతో బండి చైతన్య రెడ్డి ప్రపంచంలోనే మోటార్ వాహనాలు చేరగలిగిన అత్యంత ఎత్తయిన ప్రాంతమైన ఉమలింగ్లా పాస్ (ఉన్నతి 19,024 అడుగులు %-% లడఖ్, భారత్) వరకు ప్రయాణించారు. అక్కడి నుంచి మైనస్ 10 డిగ్రీల తీవ్రమైన చలిలో, మంచు కొండలను అధిగమిస్తూ కాలి నడకన పయనించి, సముద్ర మట్టానికి సుమారు 20,000 అడుగుల ఎత్తులో భారత జెండాను సగర్వంగాఎగురవేశారు. జెండా పక్కనే తాను అభిమానించే నేతలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫోటోలు ఉంచడం ద్వారా తన రాజకీయ విశ్వాసాన్ని, ప్రేరణను ఆకాశమంత ఎత్తుకు చేర్చారు. దేశభక్తి, ఆరాధన, నాయకుల పై అభిమానం కలిసిన ఈ క్షణం ప్రతి ఒక్కరినీ గర్వపడేలా చేస్తోంది. ఇలాంటి సాహసకార్యాలు యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయి ప్రజలు కోరుతున్నారు.

## రాములవారి కళ్యాణానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి రెండు లక్షల విరాళం

**లింగాల గణపురం,నవంబర్, 1 (ప్రజాజ్యోతి):** జీడికల్ దేవస్థానానికి పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా మనందరం కలిసి ఆలయాన్ని అభివృద్ధి చేసుకుందాము మండలంలో జీడికల్ రామచంద్ర స్వామి ఆలయంలో ఈ నెల 4నుండి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను, ఆలయ ఆవరణలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జీడికల్ రామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పక్కాగా ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులకు సూచించారు. సానిటషన్ నిర్వహణ, త్రాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు ఏర్పాటు చేయాలని అన్నారు. బ్రహ్మోత్సవాలు జరిగినన్ని రోజులు మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని, అత్యవసరమైన మందులతో పాటు అంబులెన్స్ కూడా అందుబాటులో ఉండాలని తెలిపారు. అలాగే పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఎప్పటికప్పుడు పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఆలయ పరిసరాలలో అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటలు చోటు చేసుకోకుండా గట్టి భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పార్కింగ్ స్థలాల గుర్తింపుతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు తలేత్తకుండా చూడాలని తెలిపారు. ఆలయ పరిసరాలలో విద్యుత్ సమస్యలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తిడుకోవాలని, ఆలయం నుండి బస్టాండ్ వరకు శాశ్వతంగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని అన్నారు. స్వామి వారి కళ్యాణానికి వచ్చే భక్తులకు ఆలయ ఆవరణలో చలువ పందిళ్ళ వేయాలని ఆలయ ఈవోకు సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి రామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జీడికల్ రామచంద్ర స్వామి ఆలయాన్ని అద్భుతమైన, ఆహ్లాదకరమైన పవిత్ర పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దేందుకు శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టేందుకు మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేస్తున్నట్లు వెల్లడించారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వ పరంగానే కాకుండా స్థానిక దాతలు కూడా సహకారం అందించాలని కోరారు. నా తరపున వ్యక్తిగతంగా 2లక్షల విరాళం అందించనున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్యే విరాళం ప్రకటించిన నేపథ్యంలో మరికొంత మంది దాతలు విరాళలను ప్రకటించారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, ఆర్డీవో, వివిధ శాఖల అధికారులు, ఈవో, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఓసి త్రీ ఎదుట బైఠాయించిన కొండంపల్లి గ్రామ భూనిర్వాసితులు

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్01:** గణపురం కొండంపల్లి గ్రామంలో సింగరేణి వారు తీసుకున్నటు వంటి భూమిలో 18 ఎకరాల భూమికి ఎలాంటి నష్టపరిహారం చెల్లించలేదు ఎందుకు చెల్లించలేదని అడగగా భూమి మొక పట్టా కలుస్తలేదని అట్టి భూమికి నష్టపరిహారం ఆపడం జరిగిందని సింగరేణి వారు చెప్తున్నారు ఇదే పద్ధతిలో ఇంతకుముందు ఉన్న కలెక్టర్ మోక ఎంక్వయిరీ చేసి నష్టపరిహారం ఇవ్వడం జరిగింది కానీ ఇప్పుడు అలా చేయడానికి వీలులేదని గత ఆరు నెలల నుండి నష్టపరిహారం ఇవ్వకుండా ఆపుతున్నారు పాత కలెక్టర్ కి ఒక జీవో ఇప్పుడున్న కలెక్టర్ కి ఒక జీవో ఉంటుందా అని రైతులు ఆందోళనకు గురవుతున్నారు దానికి నిరసనగా భూములకు నష్టపరిహారం కలెక్టర్ స్పందించి ఇవ్వవలసిందిగా కోరుచున్నాము అదేవిధంగా శనివారం రోజు ఓసి త్రీ ఎదుట నిరసన తెలియజేయగా సింగరేణి ఎస్టేట్ ఆఫీసర్ వచ్చి మిమ్మల్ని కలెక్టర్ దగ్గరికి తీసుకెళ్తాను మీ సమస్య పరిష్కారం చేస్తాను అని చెప్పడం జరిగింది అందువల్ల మేము ధర్నా విరమించుకోవడం జరిగింది సోమవారం నాడు కలెక్టర్ తో మాట్లాడించి మాకు న్యాయం చేయకపోతే మళ్లీ ఆందోళనకు దిగుతామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.



# ఎల్కతుర్తిలో ఎవరికి వినపడని ఎస్సీ కాలనీ కేకలు

**-మూడు రోజులుగా నీటిలో దళితులు, ఒక్కనాయకుడైన కనిపించారా**

**-ఎల్కతుర్తి బిజెపి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్**



**ఎల్కతుర్తి 01 నవంబర్ (ప్రజాజ్యోతి):** వర్షం కురిసింది నీరు నిలిచింది కానీ ఎల్కతుర్తి ఎస్సీ కాలనీ ప్రజల కష్టం ఎవరికి తెలీదు మూడు రోజుల నుండి ప్రస్తుతం ఇప్పుడు కూడా కాలనీ మొత్తం మురికి నీటిలోనే జీవనం ఈ పరిస్థితిని పరిశీలించేందుకు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఎస్సీ కాలనీకి చేరి పరిస్థితులను ప్రత్యక్షంగా చూశారు మొత్తం కాలనీలోని ఇండ్లు మాత్రమే కాకుండా పంట పొలాలు మునిగి పోయి రైతులు తీవ్ర నష్టంలో ఉన్నారని అంచనా వేశారు ఫోటోలు తీసి ఫేస్బుక్‌లో పెట్టడం కాదు అభివృద్ధి నేల మీదికి సమస్య దగ్గరకు రండి దళితవాడలో ఉన్న బాధలు మీరు తట్టుకోగలరా అని మండిపడ్డారు ఎన్ హెచ్%-%563 పనుల పేరుతో మురికినీటి కాలువలను మూసేయడం వల్లే ఇలాంటి దారుణ పరిస్థితి వచ్చిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రజల కన్నీళ్లు కనిపించవాఓటు అడిగేటప్పుడు ఇల్లు దొరుకుతుంది ఇప్పుడు ఆ ఇండ్లు నీళ్ళలో మునిగి పోయినా ఎవరూ లేరాఅని ఘాటు ప్రశ్నలు విసిరారు.కాలనీ వాసులు తమ బాధలు చెబుతుండగా వెంటనే ఎంపీడీవో విజయ్ కుమార్ కాల్ చేయగా వారు స్పందించి జిల్లా ఎన్ హెచ్ ప్రాజెక్ట్ మేనేజర్ కు ఫోన్ చేసి కాలువ పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టించారు దీర్ఘకాలిక పరిష్కారానికి బండి సంజయ్ దృష్టికి ఈ సమస్య చేరుతుంది ఇది మాట కాదు నా యొక్క బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు పది సంవత్సరాలుగా ఇదే దుస్థితి చూడటానికి ఎవరు రావడం లేదు అని కాలనీ వాసులు వారి యొక్క గోడును వెల్లబుచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో గౌరెల కాపరుల కన్వీనర్ వెంకటేశ్ బిజెపి సీనియర్ నేతలు కంచర్ల శంకరయ్య జనగాని కిష్టయ్య అల్లి కుమార్ మంతుర్తి తిరుపతి యాదవ్ రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుఫాన్-అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**గంగాధర నవంబర్ 01 (ప్రజాజ్యోతి):** మొంథా తుఫాన్ ప్రభావంతో అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ...శనివారం గంగాధర మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో గిర్ధావార్ రజినీకాంత్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ మాట్లాడుతూ...తుఫానుతో పాడైన పంటలను నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి, తక్షణ ధాన్యాన్ని తేమ లేకుండా కొనుగోలు చేయాలనీ,తడిసిన నష్ట పంటలకు ఎలాంటి అంక్షలు లేకుండా కొనుగోలు చేయాలనీ, తక్షణ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోళ్లు చేయాలని,ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులను కల్పించి రైతులను ఆదుకోవాలనీ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వాన్నికి వ్యతిరేకంగా రైతులను కలుపుకొని ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోల అశోక్ మాజీ మండలాధ్యక్షడు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ, భాస్కర్, రాములు, శ్రీనివాస్, రాజు, ఆకుల మనోహర్ పటేల్,ఆంజనేయులు,రాజశేఖర్, ఆంజనేయులు, అనిల్, కొమురయ్య, పృథ్వి గౌడ్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం



**కోనారావుపేట:నవంబర్.1(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండలం మంగళ్లపల్లె గ్రామంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు కచ్చకాయల బాల్ రాజు ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పిలుపుమేరకు మున్నూరు కాపులు 18 శాతం ఉండగా ప్రభుత్వం కులగనన నిర్వహించన సందర్భం లో కులగణలలో పాల్గొన లేకపోవడం వలన మనని నిర్లక్ష్యం వలన సర్వేలో 13 శాతం ఉన్నట్లుగా 5 శాతం తగ్గించడం వలన మనమే రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నామని సూచించారు ఈ కార్యక్రమంలో బాధ లేని బాలరాజు ఔరం సురేష్ ఎర్ర మల్లయ్య బదవేని మురళి బాధ వెని శేఖర్ చంద్రమౌళి సురేష్ పరశు రాములు మల్లేశం దశరథం నాగరాజు నరసయ్య మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పతకాలు సాధించిన సైనిక్ విద్యార్థులు



**చొప్పదండి, నవంబర్ 1 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర ఎస్ జి ఎఫ్ అండర్ 19 అథ్లెటిక్ ఛాంపియన్షిప్ పోటీలలో పతకాలు సాధించారు. కే. హెూం రాజ్ రన్నింగ్ లో గోల్డ్ మెడల్, జే.అచల్ సిల్వర్ మెటల్, జి గణేష్ లాంగ్ జంప్ లో గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్, జె.రోషన్ రన్నింగ్ లో సిల్వర్ మెడల్ గెల్చుకున్నారు. ఈ విద్యార్థులు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. విజేతలను డైరెక్టర్ రాజా దత్త, ప్రిన్సిపాల్ లింగయ్య తదితరులు అభినందించారు.

# వర్షాలతో నష్టపోయిన రైతుల పేర్లను నమోదు చేయాలి

**రామంచలో నష్టపోయిన వరి పంటను పరిశీలించిన తహసీల్దార్ రమేష్**

**మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో వరి పంటల పరిశీలన**



**చిగురుమామిడి నవంబర్ 01 (ప్రజా జ్యోతి):** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన ప్రతి రైతు పేరును నమోదు చేయాలని చిగురుమామిడి తహసిల్దార్ ముద్దసాని రమేష్ వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు. శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ రమేష్ బొమ్మగళ్ళ మల్లవ్వ నష్టపోయిన వరి పంటను పరిశీలించారు.రైతులు ఎవరు అధైర్య పడద్దని నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని ధైర్యం చెప్పారు. రామంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దొబ్బల బాబు మంత్రి పొన్నం ప్రభాకర్ కు రామంచ గ్రామంలో వర్షాలతో రైతులు నష్టపోయిన పరిస్థితిని ఫోన్ ద్వారా వివరించారు. వెంటనే స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ తాహాసిల్దార్ కి ఫోన్ చేసి వెంటనే మల్లవ్వ పంట పొలాన్ని పరిశీలించాలని ఆదేశాలు జారీ చేసినట్లు దొబ్బల బాబు తెలిపారు. తమ గ్రామానికి వచ్చి రైతులు నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన తహసీల్దార్ కు, ఆదేశాలు జారీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ తార,మాజీసర్పంచ్ పేరాల తిరుపతిరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొబ్బల బాబు,వెల్దండి వేణు,కంటే శ్రీనివాస్ దాసరి రవి,ఏఈఓ ప్రణయ్, జిపిఓ కొమురయ్య,తదితరులు ఉన్నారు.

# రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలి

**-రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**-హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ - 01 (ప్రజా జ్యోతి ):** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు- ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, మొదట కేటగిరి జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవడం జరుగుతుందని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షల ఓటర్లను నిర్ధారించడం జరిగిందని, మిగిలిన 12 లక్షల ఓటర్ల నిర్ధారణ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కేటగిరి కేటగిరి లలోని ఓటర్లను కేటగిరి కు మ్యాపింగ్ చేసే ప్రక్రియను మెరుగుపరచాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, బి ఎల్ ఓ లు, బి ఎల్ ఓ సూపర్ వైజర్ల ద్వారా ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, సిరిసిల్ల, వేములవాడ తహసీల్దార్లు మహేష్ కుమార్, విజయ్ ప్రకాశ్ రావు, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, ఎలక్షన్ సెక్షన్ అధికారి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.